# 'మనస్సు చెడలేదు'

డాక్టర్ శంకరయ్యకి మొదటి సారిగా కళ్ళు చెమ్మగిల్లిన రాత్రి. వర్షంలో ఎన్నో ఏళ్ళు తడిసినరోజులు తిరిగినై. ఐనా ఆరోజు తడవటంలో మనస్సే తడిసింది. కాని తన తప్పేమిటి? తనే కారణమా? అన్నదే తేలక తికమకగా వున్న మనస్సులో బాధ సన్నగా తిరుగుతోంది. వర్షం ఇంకా కురుస్తోంది. తెల్లవారటం, పొద్దువాలటం మబ్బుల్లోనే జరిగిపోయి చీకట్లు చుట్టూ కమ్ముతున్నాయి. గదిలో దీపం వెలుగుతోంది. దూరంగా సముద్రం హోరు తగ్గినట్లు వినపడటం లేదు. కటకటాల ముందు వర్షపుధారలు పూచల్లా నిలుస్తున్నాయి. రోడ్డుమీద కార్లలైట్లు అప్పుడప్పుడు మసగ్గామెరుస్తూ నీటిలో ఇంజను ఏడ్చినట్లు, వెళ్ళలేక వెళ్ళటం వినపడుతోంది.

ఆకాశం వున్నట్టువుండి, మెరుపుల పందిరిలా అన్నిపక్కలా తోరణాల్లా కదులుతూ మెరిసిపోతోంది. ఏదో ఆకారము బాదంచెట్టు మొదట్లో కదిలి కటకటాల దగ్గరకి జరగటం చూసి వులిక్కిపడి, బయట దీపం వేస్తే వెలగకపోతే. కటకటాల దగ్గరగా వచ్చి చూశాడు. ఎలా వచ్చింది! అని ఆశ్చర్యంతో చూస్తున్నాడు. సుభద్ర భయపడుతూ సన్న కంఠంతో కీచుగా అరిచినట్టు వేడుకుంది. ''డాక్టర్! కాస్సేపు ఏమీ అనకండి; నేను ఎవర్నీ ఏమీ చెయ్యను.'' అంటూ వెక్కుతోంది. ప్రొద్దుట తను దగ్గర వుండగా వేసిన ఇనపగొలుసు కాలిని గుంజుతూ మెట్లపైన మెరుపులో కనపడింది. ఎల్లా తప్పించుకు వచ్చింది. అర్థం కావటం లేదు. మళ్ళీ ఆకాశం మెరుస్తోంది. మాసిన బట్టలకి, రక్తపు మరకలు పల్చగా కనపడుతున్నాయి. ఈసారి పెద్ద గొంతుతో "ఎందుకు వచ్చావు?'' అని అడిగాడు శంకరయ్య.

"మీ వెంకటేష్ రోజూ సీతాల్ని రాత్రిళ్ళు తీసుకుపోతాడుగా? అది నేను చూశానని మీకు అబద్దాలు చెప్పి, నన్ను

శివరాజు సుబ్బలక్ష్మి

కొట్టాడు. మీరూ కొట్టమన్నారుగా! పోనీలెండి, మీరు వెళ్ళాక ఇనపగొలుసు తలకేసి కొట్టాడు చూడండి." అంటూ ఏడుస్తూ చెపుతోంది.

శంకరయ్యకి తలుపు తీసి లోపలికి రమ్మనాలని వుంది. గడియ తియ్య బోయాడు.

"వద్దు. తెరవద్దు. తెరిస్తే పారిపోతా ఈ మెరుపులంటే ఎంతో భయం. వానంటే అసలు గిట్టేదిలేదు. ఇప్పుడు భయం పోయింది. ఇక్కడే బాగుంది. అమ్మకూడా వాన వచ్చినరోజే చచ్చిపోయింది

కాస్సేపు సుభద్ర మాట్లాడలేక పోయింది. వర్షపు నీటిలో కంటి నీరు కలిసిపోయింది. మొహమ్మీదపడ్డ జుట్టుని చేత్తో వెనక్కి దువ్వినట్టు వేళ్ళతో సవరించుకుంటోంది.

"వర్షంలో తడిస్తే జబ్బుచేస్తుంది. లోపలికిరా," అన్నాడు శంకరయ్య.

తల అడ్డంగా వూపి, పిచ్చివాళ్ళకి ఇంకేజబ్బూ చెయ్యదని పొద్దున్న మీరు అనడం విన్నాగా! పోనీండి కాని నిజంగా చెప్పండి, డాక్టరుగారూ!" అంటూ శంకరయ్య కళ్ళల్లోకి చూస్తూ, "నాకు నిజంగా పిచ్చేనంటారా!" అని అడిగింది సుభద్ర.


"మరి ఇల్లా వర్షంలో రావటం మంచివాళ్ళు చేస్తారా చెప్పు." అని శంకరయ్య మెల్లిగా అడిగాడు.

"మరి నేను ఏం చెయ్యను. వెంకటేష్‌కి నేను అంటే గిట్టదు. మరి మీ స్నేహితుడు నన్ను పిచ్చిదాన్నిగా వుంచమని మీకు అప్పగించె. మీరేమో మందు ఇవ్వరాయె. అదికాదు; మందు నాకు పనిచెయ్యదుకదా ఖర్మ! పోనీ డాక్టర్. పిచ్చివాళ్ళని ఎందుకు చంపెయ్యరు ? ఈ బాధలు పడేకంటే అదే నయంగా! బోలెడు డబ్బు మిగుల్తుంది," అని గొణిగింది సుభద్ర.

"మరి రాజాని బాధపెడితే పడలేకేగా తీసుకొచ్చి ఇక్కడ పెట్టాడు. ఎంత మంచివాడో చూడండి; పాపం. రోజూ ఫోన్‌చేసి ఎలావుంది అని అడుగుతాడు. ఎంతో ఆతురత అతని కంఠంలో వినపడుతుంది," అని శంకరయ్య రాజుమీద సానుభూతితో అన్నాడు.

కొంచెము సేపు మెరుపుల్లోకి చూసింది. ఉరిమినప్పుడు గుండెలు రుద్దుకుంటోంది. దీనంగా "డాక్టరుగారూ, నాకు తగ్గటం మీ స్నేహితుడికి ఇష్టం లేదు. ఆరోజు కోపం వచ్చింది. ఇంకా మామూలు మనిషి కనక అపుకోలేక పోయాను. ఇప్పుడైతే వెంకటేష్ చంపుతాడు," అని కొంచెముసేపు మౌనంగా కూర్చుంది. మళ్ళీ మొదలు పెట్టింది మాటలు సుభద్ర: "డాక్టర్‌గారూ, నిద్ర వస్తోందా ?"

"లేదులే," అంటూ గదిలో మరో లైటు వేశాడు శంకరయ్య.




"ఆ సీసా
"మనుష్యు
లోపిస్తే జబ్బు
దుకు వాటిని
అవలించాడు
"నేను చ
తీసుకోండి.
కోవచ్చు. ఐ
టగా! బామ
రకం పిచ్చి
రాజుకూడా
అని అడిగిం
"మరొ
ఏ పిచ్చి ఐ

'ట్టడం భరించడం ఎల్లా,'' అని ఏదో లోచిస్తూ అనేశాడు శంకరయ్య.

మొహం మోకాళ్ళల్లో దాచుకు ఎంతసేపో ఏడ్చింది సుభద్ర.

''పోనీ ఇంక ఎప్పుడూ అలా చెయ్యకండి. జరిగిపోయినదానికి బాధపడుతున్నారంటే మీరు మామూలు మనిషి అవుతున్నారు.'' అని వోదార్చాడు శంకరయ్య.

''మీ స్నేహితుడు అలా చెప్పినందుకు బాధగా ఉంది డాక్టర్. నాకు అమ్మ చిన్నప్పుడే, ఇలా వాన వచ్చిన రోజు చచ్చిపోయింది. మళ్ళీ వర్షాకాలం వచ్చేదాక బామ్మే పెంచింది మమ్మల్ని. మరో ముసుర్లో పిన్నిని తీసుకువచ్చాడు నాన్న.

పిన్ని ఎప్పుడూ నాకు పనులు చెప్పేది. చెయ్యకపోతే మొట్టేది. మళ్ళీ వర్షాల్లో పిన్నికి కొడుకు పుట్టాడు. వేడినీళ్ళు కాయలేవని గరిటెపెట్టి తలమీద కొట్టింది. ఇల్లాగే ఎంతో రక్తం కారింది." తల తడుముకు ఏడ్చింది. మళ్ళీ చెప్పటం మొదలు పెట్టింది: "బామ్మని అత్తయ్య తీసుకువెళ్ళిన రోజుకూడా పెద్ద పెద్ద వురుములతో వర్షం వచ్చింది. బామ్మతో వెడతానని ఏడ్చా మా పిన్ని కోపంతో పెరట్లోకి గెంటి పెరటి తలుపులు మూసింది భయంతో గట్టిగా ఏడిస్తే నాన్న తలుపు తీసి లోపలికి పిల్చుకెళ్ళాడు. నాన్న చూడకుండా పిన్ని నా తలని గోడకేసి కొట్టింది. ఆ రోజు రక్తంతో జడ తడిసింద. పక్కింటి భూషణం బాబయ్యగారు మర్నాడు మందేశారు. పిన్ని నన్నెవరితో మాట్లాడనిచ్చేదికాదు. వంట చెయ్యటం నెమ్మదిగా నేర్చుకున్నా.


"పన్లు చేస్తున్నా కనక పిన్నికొట్టేది కాదు. కాని, భూషణం బాబయ్యగారి అమ్మాయి బంగారు గాజులు ఎరువు తెచ్చానని చేంతాడుతో కొట్టింది. పిన్ని బంధువులు ఎవరో ఆ వూరికి బదిలీ అయి వచ్చారుట ఆ ఇంటి ముసలమ్మ రోజూ వచ్చేది. పిన్నితో ఎప్పుడూ పెళ్ళిళ్ళ ముచ్చట్లే మాట్లాడేది. మళ్ళీ వర్షాలు రాకుండా నా పెళ్ళిచెయ్యమని పిన్ని నాన్నగారికి రోజూ చెప్పేది. మీ స్నేహితుడు రాజా అని ఆ ముసలమ్మ చెప్పింది." వెక్కుతూ కొంచం సపు మాట్లాడలేదు సుభద్ర.

"ఓ మాత్ర ఇస్తాను వేసుకు పడుకో రాదూ?" అని సీసా తెరిచాడు శంకరయ్య.

"పోనీ మాట్లాడనులెండి డాక్టర్ గారూ. ఈ రాత్రికి నిద్రపోను. నిద్ర పోతే ఇంక లేవను. నాకు తెల్సుగా." అంటూ ఆకాశంలోకి చూస్తూ మూతి ముడుచు కూర్చుంది సుభద్ర.

గదిలో లైటు ఓపక్క మొహంమీద పడుతోంది సుభద్రకి. వుండి వుండి చేత్తో గుండెపైన రుద్దుకుంటోంది. సుభద్ర మొహంలోకి చూస్తూ "పెళ్ళి తర్వాత చెప్పండి" అని అడిగాడు శంకరయ్య.

"[illegible]కు తండ్రిగారు వచ్చా[illegible]న్నారో ఏమో, మళ్ళీ[illegible]ప్పేసుకున్నారు. పెళ్ళి వె[illegible]నా, ముహూర్తం రోజు పెద్ద[illegible]వురుములతో మొదలు పెట్టింది! మా పిన్ని నన్ను తిట్లతో దీవించింది. బామ్మ చాటుగా కళ్ళవత్తు కుంది. కొత్తగొలుసు, సూత్రపుతాడు మెరుస్తూంటే సందులో నిల్చుని చూసుకు మురిసేదాన్ని. "అంత మురు స్తున్నావు. నీ మొహాన ఎంత అప్పుచేసి పెట్టామో ఏమన్నా తెలుసా? మిగిలిన వాళ్ళమాట ఆలోచిస్తేగా మీ బాబు," అని నన్నూ నాన్ననీ ఆ రోజునించే రోజూ తిట్టేది పిన్ని




"శ్రావణమాసం వచ్చింది. దొడ్డి నిండా పచ్చటి గడ్డి, గుబురుగా పెరిగిన నందివర్ధనం చెట్టుకు ఆకు కనపడకుండా పూస్తోంది. పెరటిలో పువ్వులు, వర్షపు చుక్కలు మొయ్యలేక వణుకుతూ వంగేవి. నల్లరేగడి కాళ్ళకి పట్టుకుంటే వదల్దు పువ్వులు కొయ్యాలన్న కోరిక వున్నా తులసికోట దగ్గరే నిల్చుని చూసే దాన్ని. రే: మందారచెట్టు ఎంత బాగుం దేదో—నేనే వేళా – చెట్టంతా పువ్వులేః" ఎంతో వుత్సాహం సుభద్ర కళ్ళల్లో మెరిసింది "ఎర్రటిపూలు ముదరాకుపచ్చ ఆకుల్లో దాక్కుని చూస్తున్నట్లుండేవి."

శంకరయ్య నిద్రపోదామని లేచివెళ్ళి, మళ్ళాసిగరెట్లుతెచ్చుకొచ్చికూర్చున్నాడు.

"బామ్మ శ్రావణ మంగళవారం నోము పట్టిద్దామని చీకటితో లేపి హడావిడి పడుతోంది. మీ రాజా సిల్కులాల్చీ, పైజామాతో బండీ దిగి, నన్ను పంప మని నాన్నకి చెప్పి, తల్లికి సుస్తీగా వుంది అని తొందరపెట్టి నన్ను తీసు కెళ్ళాడు.

"బామ్మకి నన్ను వంటరిగా పంపటం ఇష్టంలేదు. పిన్ని రానని చెప్పేసింది. చేసేదిలేక నాన్ననన్నుబండిఎక్కించాడు.

"బండి కాలవగట్టుమీద పోతోంది. పచ్చటి చెట్లూ, ఎర్రటి పూలూ నవ్వు తున్నట్లు వున్నాయి. వంతెనదగ్గర బండి ఆగింది బస్సుకోసం నిల్చో వాలి. బండీకొట్టు వెంకన్నకి మా నాన్న తెల్సు; బల్ల తుడిచి కూర్చోమన్నాడు.

"గులకరాళ్ల బురదలో కాళ్ళుపెట్టాలి. పసుపుకాళ్ళకి ఎఱ్ఱమట్టి పట్టుకుంది. కుచ్చెళ్ళు పైకి పట్టుకున్నా 'అవే పల్లె

టూరి అలవాట్లు, మానాలి' అని కసిరారు మీ రాజా

''బస్సు దగ్గరికి. వాళ్ళ పాలేర్లు వచ్చారు ఇంటి దగ్గర అత్తగారు హడా విడి చేశారుట డాక్టరు వచ్చి వెళ్లాడని రాజాకి వాళ్ళ గుమాస్తా చెప్పాడు.

''వీధి గుమ్మంలో గుమ్మం పైన లాంతరు కొక్కానికి కట్టిపెట్టారు. కీనీడని మంచంలో అత్తగారు పడుకుంది. ఏం చెయ్యాలో తెలవక గదపలో నిల్చున్నా వంటమనిషి లోపలికి పిల్చి కెళ్ళింది. రెండురోజులు ఎవరూ మాట్లాడ లేదు. అందరూ ఆదోలా చూశారు. మీ రాజా మాత్రం ఆ నీళ్లు పట్టుకురా, ఆ జావ తీసుకురా, అని అప్పుడప్పుడు చెప్పేవాడు. అత్తగారు నన్ను చూడ గానే కళ్ళు మూసుకునేది

''మీ రాజా పట్నం వచ్చేశాడు. వచ్చేరోజు నన్ను పిల్చి 'మా అమ్మ చెప్పినట్టు విని ఆవిడకి కావల్సిన వుపచారాలు చెయ్యాలి తెల్సిందా: ఆడపిల్లలు లేరు కనక నువ్వు అంటే అమ్మకి ఇష్టం. అమ్మదగ్గరే వుండు. మీ నాన్నని చూడా లంటే ఆయనే వచ్చి వెడతాడులే' అని చెప్పి, తండ్రి పిలిస్తే వెళ్ళిపోయాడు.

''ఎందుకో ఆ ఇంట్లోకంటే. పిన్ని కొట్టినా, తిట్టినా మావాళ్ళ ఊళ్ళోనే బాగున్నట్టు తోచింది.

''ఎవరైనా అత్తగార్ని చూడ్డానికి వస్తే. మా కోడల్ని చూశారా! అని చూపెట్టడం, పిల్ల లక్షణంగా వుంది అని కనక అన్నారో 'ఏం లక్షణమో! ఏమీ తెలీదు, వట్టిమొద్దు. మావాడు. మొన్న గోలపెట్టి వెళ్ళాడు. మామగారికి నచ్చిందిట; వప్పుకు ఊరుకున్నారు. నేను చూడలేదు సుమండీ! ముందు నేను చూసివుంటే ఒప్పుకునేదాన్నే కాదు:' అంటూ, నా ఎదటే నన్నూ మా వాళ్ళనీ ఏకరువు పెట్టేది.

''మీ రాజా మాత్రం, తల్లిదగ్గర ఎందుకో గోలపెట్టడం? మీ రాజా మొదట నాకు వుత్తరం రాస్తే ఆ ఇంట్లో వాళ్ళు అంతా చదివారు. ఆ ఉత్తరం అంతా వాళ్ళ అమ్మగొడవే. ఆవిడ చాలా ఆనందించి, మీ రాజాకి నేను తగనంటూ ఇంకా ఎక్కువలు చెప్పుకునేది

''చలికాలం వచ్చింది. మీ రాజా మనగచీకట్లో బండి దిగాడు. వులెన్ సూట్‌తో లావుగా ఎత్తుగా కనపడుతున్నాడు. ఇంటినిండా లాంతర్లు వెలిగించారుకూడా. కళ్ళజోడు పెట్టుకున్న అమ్మాయి బేగ్ తిప్పుకుంటూ హాల్లోకి వచ్చింది అత్తగారు పళ్లు కుట్టుకుంటూ, 'ఎవరమ్మాయిరా,' అని అడిగారు.

''వుయ్యాల బల్లమీద చెరో చివరా కూర్చుంటూ, 'మన వూరు చూస్తానంటే తీసుకువచ్చా. స్నేహితుడి చెల్లెలు.' అని చెప్పాడు.

''అప్పుడే నా మనస్సు చిన్నబో




"మళ్ళా ఏవో కొత్తపన్నుల పట్టిక తయారుచెయ్యటానికి కాబోలు వెళ్తోంది!"

యింది ఐనా నేను ఏమి అనుకుంటే ఎవరికి కావాలి. ఆ చలిలో వేడి నీళ్ళు పెట్టించి ఆ అమ్మాయికి స్నానానికి ఏర్పాటు చెయ్యమని నాకు చెప్పాడు. ఆ ఇంట్లో ఎవరికి కావల్సినవి వాళ్ళకి అమర్చడం నేర్చుకున్నా.

"మర్నాడు ఆ అమ్మాయిని సాయంకాలం నీరెండలో వూరు చూపెట్టాలని తీసుకెళ్ళాడు. చాలా చీకటిపడ్డాక ఇల్లు చేరారు. మామగారు కోపంగా చూడటంతో మీ రాజా తల్లి దగ్గర తండ్రిపైన విసుక్కున్నాడు. అర్థంలేకుండా ఆయనెందుకు అలా కోపగించుకోవటం అంటే, తల్లి పోనీలే అని సర్దిచెప్పింది. పిన్నికి పురిటిరోజులు అని నాన్న కబురు పెట్టాడు. అత్తగారు నన్ను పంపేందుకు ఇష్టపడలేదు. ఆరోజు కొత్తబట్టలు కట్టి మేడపైన గదిలోకి పంపారు అత్తగారు. మీ రాజా గదితలుపులు మూశాడు. ఓ మంచముపైన ఆ అమ్మాయి పుస్తకం చదువుతూ పడుకుంది.

"మీ రాజా వెళ్ళి బల్లదగ్గరగా కుర్చీ జరుపుకూర్చుని బైటకి చూస్తున్నాడు. మీ రాజా నాకు రెండోమంచము చూపెట్టి

పడుకోమన్నాడు. దీపం తగ్గించి బల్ల మీదే తలెట్టుకు పడుకున్నాడు. మంచము చివరగా ముడుచుకు పడుకున్నా. గది అంతా చీకటి. కొద్దివెల్తురు గోడపక్క నిల్చింది. దీపానికి అడ్డుపెట్టిన పుస్తకం నీడ గోడపైన పడుతోంది. రాజు కుర్చీలోలేడు. పక్కమంచం ఖాళీగా వుంది

"గుండెలు కొట్టుకున్నాయి. కిటికీ లోంచి బైటకి చూశా. మీ రాజా ముందు లోపలికి వచ్చాడు. ఆవిడకి నేను వున్నా నన్న గుర్తేలేనట్లు రాజా చేతిలో గ్లాస్ తీసుకు నీళ్ళు తాగి వళ్ళు విరుచుకుంటూ దుప్పట్లోకి జరిగి పడుకుంది.

గోడవారగా కూర్చుని కొంగు కప్పు కున్నా. మీ రాజా మొదట కప్పుకు పడుకున్నా, మళ్ళీ లేచి, 'చలిలో కింద కూర్చోవటం ఏమిటి! మంచముమీద చోటు వుందిగా!' అంటూ రెక్కపుచ్చుకు నామాట వినకుండా తీసుకెళ్లాడు. రానని గింజుకున్నా వదల్లేదు. చివరగా పట్టీ మీద ముడుచుకు పడుకున్నా.


తన రగ్గు కప్పి, చెయ్యి గట్టిగా పట్టుకు రాజా హాయిగా నిద్రపోయాడు. నేను కదలకుండా చూస్తూ పడుకున్నా. తెల్ల వారకుండా లేచి వరండాలోకి వచ్చా. మామగారు మెట్లు దిగటం చూసి నిల్చి పోయా. కింద గదిలో అత్తగారూ మామ గారూ ఘర్షణపడటం బైటకి వినపడు తోంది.

"ఆ రోజు రాజా నాకేసి కోపంగా చాలాసార్లు చూశాడు. కాని, నేను ఏం చేశానో అర్థంకాక తలవంచుకు తప్పుకు తిరిగాను.

"మీ రాజాకి ఆ రోజు వుద్యోగంలో చేరమని వుత్తరం వచ్చింది. ఆ హడా విడిలో నా గొడవ వదిలేశాడు. సాయం త్రము బస్సుకి బయల్దేరాడు.

"ఆ అమ్మాయి తలకి మఫ్లర్ చుట్టుకు బేగ్ పుచ్చుకు ముందే వీధిలోకి వెళ్ళి నిల్చుంది. అత్తగారు వుయ్యాల బల్లదగ్గరే నిల్చుని చూస్తున్నారు. న న్నెవ్వరూ పిలవకపోయినా ఆవిడకి దూరంగా గోడవెనక నిల్చుని చూస్తున్నా. మీ రాజా తల్లికి వెళ్తున్నట్లు చెప్పాడు. నా కేసి చూశా డనుకున్నా కాని, నా వెనక నిల్చున్న వంటావిడ 'వెళ్ళిరా, నాయనా' అంటూ ముందుకు వచ్చింది. నాకు చాలా దుఃఖం వచ్చింది. మళ్ళీ నా కేసి చూడనైనా లేదు. బండిలో చివరగా కూర్చుని చేతులు దులుపుకుంటు న్నాడు. ఆతనితో బండీ ఎక్కి మళ్ళీ వక్కసారి ప్రయాణం చెయ్యాలని ఎన్నిసార్లో అఃపించేది. ఎన్నిసార్లో కలలో బండి ఎక్కినట్లు వచ్చేది. కాని మధ్యలో మీ రాజా ఇంకో అమ్మాయి కనపడ్డంతో కల తేలిపోయేది.

"రాజా వెళ్ళాక తండ్రికి తప్ప మరెవ్వరికీ వుత్తరం వ్రాసేవాడు కాదు. అత్తగారి మూల్గుడు ఎక్కువైంది.



"వెలుపల అంతమందిజనం గుమిగూడారు దేనికి ?"
"అమ్మాయి అభినయానికి ముగ్ధులై, అభినందనలు అందజేయటానికి వచ్చారేమో."

రోజూ మామగార్ని సాధింపులు మొదలుపెట్టింది. ఓ మంచిరోజు వస్తుంది అన్న ఆశతో రోజూ ప్రొద్దున లేవగానే దేముడుకి మొక్కుకునేదాన్ని కాని దేముడికి దయే వుంటే, అందరి దృష్టిలోనూ నేనే వుండేదాన్ని. మీ రాజా నన్నే ఆదరించేవాడుగా ?'' అడ్డు వచ్చే దుఃఖాన్ని మింగుకుంటూ మళ్ళీ చెప్పటము మొదలెట్టింది. "మీ రాజా నామాట మాత్రం ఉత్తరంలో వ్రాయటమే లేదు. ఇంట్లో అందర్నీ అడిగినట్లు వుంటుంది. మామగారికి వచ్చిన వుత్తరాలు రహస్యంగా చదివేదాన్ని. వుత్తరము చివర నా కోసం నేనే వెతుక్కునేదాన్ని. కాని నేను తప్ప అందరూ వుండేవారు. ఎన్నోరాత్రులు దుఃఖపడ్డా దేముడికి జాలిలేదు. దేముడికి జాలేమిటి? నాకు పిచ్చే ! అప్పుడే ఎక్కువుంటుంది. నాన్న వచ్చి చూసివెళ్ళేవాడు. ఆ సారి వచ్చినప్పుడు చాలా సుస్తీపడ్డాడట. తన పాతకోటులో, ఎరువు మనిషిలా కనపడ్డాడు. నన్ను చూసి కళ్ళు వత్తుకున్నాడు. 'అంత చిక్కిపోయావేమమ్మా' అంటూ అర్భకంగా మాట్లాడ్డం చూసి, నేనూ దుఃఖపడ్డాను. జేబులోంచి మల్లెమొగ్గల పొట్లం తీసి చేతిలో పెట్టాడు. 'నువ్వు వేసిన మొక్కలు విరగపూస్తున్నాయి. బస్‌కి టైమ్ అవటంవల్ల కొద్దిగా కోసుకు వచ్చా' నంటూ ఎంతో ప్రేమగా నాన్న చెప్పాడు. ఆ రాత్రి అంతా నాన్నే కలలోకి వచ్చాడు. మర్నాడు అత్తగారు కోపడ్డారు. 'రోజూ ఏడుస్తూకూర్చుంటే ఆ కళ్ళు చూడలేకపోతున్నాం. వాడేమో రమ్మని రాయడాయె ; మీరు తీసుకెళ్ళి

కొడుకు దగ్గర దింపి రండి' అంటూ మామగారిమీద విరుచుకుపడ్డారు.


"వర్షాకాలం సన్నజల్లులతో మొదలైంది. శ్రావణంలో బంధువుల ఇంట్లో పెళ్ళికి అత్తగారు మామగారు బయల్దేరారు పెళ్ళికి తిరుపతి వెళ్ళాలి కనక నన్ను పట్నం తీసుకువచ్చి వదిలి వాళ్లు వెళ్ళాలన్న ఆలోచన చేసుకున్నారు. నన్ను ఓసారి మా నాన్నని చూసిరమ్మని ఊరికి పంపారు. ఈసారి పెరడు అంతా పాడుబడ్డట్టు వుంది. మందార చెట్టు మొదట్లోకి నరికించిందట పిన్ని. నందివర్ధనం చచ్చిపోయింది. దానిదీ నాదీ వకటే వయస్సు. ఇల్లు అంతా ఏదో దిగులుగా వున్నట్టు వుంది. నాన్న నేను వెళ్ళేసరికి చిరిగిన పంచె కట్టుకూర్చున్నాడు. నా చిన్నప్పుడు నాన్న పంచ ఎప్పుడూ మడతలా వుండేది. నాన్నని చూసి ఏడ్చా. పిన్ని కసిరింది: 'ఏమి వచ్చింది ఇప్పుడు. గుమ్మంలో అడుగు పెట్టగానే. ఆ ఏడుపేమిటి' అని రెండురోజులు నాన్న దగ్గరే గడిపాను

"నాన్న పిన్ని లేనప్పుడు చెప్పుకున్నాడు 'నా సుఖం మీ అమ్మతోనే పోయింది. ఏదో కాలం జరగాలిగా' పిన్ని వచ్చింది – మరి మాట్లాడలేదు. ఆరోజు మధ్యాహ్నం మామగారు గుమాస్తాని పంపారు నాన్న తెచ్చిన చీర చూసి పిన్ని రుసరుస లాడింది 'ఇంతింత ఖరీదులు పెట్టి కొనేందుకు మనమేమన్నా జమీందార్లమా.' అంటూ విసుక్కుంటూనే మొహాన విసిరినట్టు పడేసింది. నాన్న నొచ్చుకున్నాడు నేను నాన్నకి దణ్ణంపెట్టా. పిన్ని గదిలోకి వెళ్ళి తలుపు మూసుకుంది. సాయంత్రానికి ఇంటికి చేరాము' మా ప్రయాణంరోజు హడావిడిపెట్టి మామగారు తన బట్టల సంచీ ఇంటిదగ్గర మర్చిపోయారు. నేనా రాత్రి అంతా రైల్లో ప్రయాణం చెయ్యటం అదే మొదలు. మర్నాడు పొద్దుఎక్కాక ఇల్లు వెతుక్కుంటూ చేరాము మీరాజా ఇంటిదగ్గరే వున్నాడు. వాళ్ళ అమ్మనీ నాన్ననీ సంతోషంగానే లోపలికి తీసుకెళ్ళాడు. నాకేసి చూడలేదు మామగారే 'అమ్మాయిని తీసుకొచ్చాము' అని చెప్పారు

"తల్లి కొంగుతో మొహం తుడుచుకుంటూ విశేషాలు అడుగుతున్నాడు. తండ్రి సంచీ మర్చిపోవటం విని తన లుంగీ తెచ్చిఇచ్చాడు ఆ సాయంత్రం ఆ అమ్మాయి వచ్చింది. మొహం చిట్లించి నాకేసి చూసింది. అత్తగారు వూరుకోక. 'ఆ పిల్ల ఇక్కడే వుంటోందా ఏమిటి.' అని కొడుకుని అడిగారు.

"మాట తప్పిస్తూ. 'మనం ఈ పూట కూడా బైటికి వెళ్ళి అవీ ఇవీ చూసి. హోటల్లో భోంచేసివద్దాము' అని తల్లిని మరపించారు.

"తల్లీ తండ్రీ వున్న నాలుగురోజులూ ఆ అమ్మాయి మేడ మీద గదిలోనే



"మీరే చెప్పండమ్మా. ఏ యింట్లో అన్నము బాగా జీర్ణమవుతుందో. అక్కడే తింటూ వుండమని డాక్టరు సలహాయిచ్చాడు. అందుకనే రోజూ మీ యింటికి వస్తున్నానమ్మా!"

---

వుంది. కిందకి రాలేదు. సంసారానికి ఏర్పాట్లు చేసి వాళ్లు తిరపతికి వెళ్లిపోయారు. తెల్లవారి వంట సిద్ధం చేసి పెట్టి. వడ్డించినపళ్లెం పైకి తీసుకెళ్లాడు మీ రాజా: ఆ రాత్రికి ఇద్దరూ కలిసే వచ్చారు. పగలంతా వంటరిగా ఆ ఇంట్లో గడవటం చాలా భయమేసింది. 'దీపం వెయ్యాలనికూడా తోచలేదా,' అని విసుక్కున్నాడు.

"'సినిమాలో హీరోలా మీరు వచ్చి జాలి పడి, లైటు వెయ్యాలనేమో' అంటూ ఆవిడి మెట్లు ఎక్కింది. రాజా ఎందుకో మేడమెట్ల మొదట్లోనే నిల్చున్నాడు. నేను వంటగదిలోకి తప్పుకున్నా. రాజా వంటగదిలోకి వచ్చాడు. 'నిన్ను తీసుకువస్తున్నట్టు నాన్న వుత్తరము వ్రాయలేదేం.' అని అడిగాడు. నేను మాట్లాడ లేదు. 'జాలి పడి ఆదరించే మామగారు వుండగా ఇక్కడ కెందుకు ప్రయాణం కట్టించావు!' అని మళ్ళీ అడిగాడు. ఆ మాట మామయ్యనే అడక్కపోయారా అనాలనిపించింది. కాని, అనలేను గోడదగ్గరగా జరిగి వదిగి నిల్చున్నా. ఆశాద వచ్చినట్లువుంది– 'ముసలాడు అసాధ్యుడే! చెప్పా పెయ్యకుండా దిగవిడిచి పోయాడు. ఏయేడు

పేనా వచ్చిందేమో. ఖర్మ.' అంటూ పగలపడి నవ్వింది. ఆ నవ్వులో పురుమినంత భయమేసింది. 'మామయ్య ఎంత మంచివాడు. ఛా. ఎల్లాంటి మాటలు అంది.' అన్న బాధతో దుఃఖం ఆగలేదు. మీ రాజా అవిడిని ఒక్క మాట అనలేదు. 'ఆ ఏడుపొకటి వచ్చు', అని నన్నే అసహ్యించుకున్నాడు. ఆడది ఏడిస్తే జాలి పడటం కథల్లోనే అనుకుంటా? అందులోనూ భార్యలు ఏడిస్తే భర్తలకి జాలి వుండదేమో. నాలాంటిది ఏడిస్తే మరీ కోపం రావచ్చు: అవునా? డాక్టర్!" అని సుభద్ర మాట్లాడ్డం ఆపింది.

"ఐతే నువ్వు ఈ ఊరు వచ్చేదాకా మామూలుగానే వున్నావా? ఆ అమ్మాయి నీకు 'ఇది రెండోసారి,' అని చెప్పిందేమిటి? రాజాకి ఆ అమ్మాయి మారపు చెల్లెలు కాదా?" అంటూ ఆత్రుతగా డాక్టర్ శంకరయ్య ప్రశ్నలు వేశాడు.

ఆకాశం ప్రళయతాండవం చేస్తోంది. మెరుపులు అనంతం వెలిగించిన కాగాడాల్లాగా వెలిగిపోతున్నాయి. సుభద్ర ప్రళయంలో అంతమయ్యే సృష్టిలా కదిలిపోతోంది. మృత్యుముఖం చేరిన యోగిలా కడపారి నవ్వులా నవ్వింది. "లేదు డాక్టర్! నా కేమి వచ్చిందో నాకే తెలీదు. ఆ రాత్రి ఇద్దరూ భోజనం చెయ్యలేదు. ఆ రాత్రి నాకు భోజనం నిద్రా రెండూలేవు. తెల్లవారి చాలాపొద్దు ఎక్కి అవిడ దిగి వచ్చింది. గిన్నెలు చెంబులు అన్నీ దొర్లించింది. రాజా రావటం చూసి. పెరట్లోకి వెళ్ళి కూర్చుంది.

"మీ రాజా ఆవిడని చాలాసేపు బతిమాలాడు. నన్ను కాఫీ వేడిగా తీసుకు రమ్మని కేకపెట్టాడు. నాకు ఇష్టంలేదు; ఐనా తీసుకెళ్ళా. ఆ గ్లాసు నా మొహానికి వేసికొట్టింది. కళ్ళల్లోపడి కళ్లు మండాయి. ఆ వేడికి నా మొహం చాలాసేపు మండింది. ఆ రోజు నేను వంట చెయ్యలేదు. ఇద్దరూ బయటకి వెళ్ళి తిని వుంటారు. రాజా కాయితంలో కట్టిన పొట్లం వంటింటికిటికీలో పెట్టి వెళ్ళిపోయాడు. నేను లేచి ఏమిటో చూడలేదు. మళ్ళా రాజా వచ్చి ఆ పొట్లం నా దగ్గర పెడుతున్నాడు. రావటమే ఆవిడ చాలా కోపంగా వచ్చింది. రాజాని గిల్లి, రక్కింది. నన్ను కాలితో తన్నింది. నా తల గోడకి తగిలింది. నా తలని పట్టుకు మళ్ళీ కొడుతోంది. నేను లేవబోయి ముందుకు పడ్డాను. ఆవిడ చేతిమీద పడి వుంటా; నా పన్ను చేతిలో దిగిందిట. నా పన్ను కదిలేదాకా కొట్టింది. మీ రాజా 'ఏమిటా పిచ్చికోపం,' అన్నాడు 'ఎవరికో పిచ్చి తేలుస్తా' నంటూ ఇల్లు ఎగిరేలా అరిచి వెళ్ళిపోయింది.

"నా నోటినుంచి రక్తం కారుతోంది. మీ రాజా ఏదో మాట్లాడుతున్నాడు. మొదట తల దిమ్ముగా వుంది. అర్థం కాలేదు. 'చాలా మంచిది. కోపం తగ్గాక చాలా బాధపడుతుంది పాపం,' అని.

ఆవిడ మీద జాలిపడుతున్నాడు. నీళ్ళు తెచ్చి దగ్గర పెట్టాడు. అవే అమృతంలా తాగాను. మీ రాజా నన్ను అందలం ఎక్కించినంత మురిసిపోయాను. ఆ క్షణంలో అతను నావాడేనన్న వెఱ్ఱికోరిక కలిగింది. కాని కలకంటే తొందరగా కలిగిపోయింది నా ఊహ. ఈ వెంకటేశుని వెంటపెట్టుకు వచ్చింది ఆవిడ. చేతిలో తాళ్ళు, కట్టలు పట్టుకువచ్చాడు. రాజా అర్థం కానట్టు ఆవిడకేసి చూశాడు. 'అల్లా చూస్తావేం. కనపట్టంలా' అంటూ ఒగరుస్తూ నాకేసి చూపెట్టింది. ఈ వేంకటేశు దూరంగా పిల్చుని భయపడుతూ తాడు విసిరాడు నాకు అర్థంకాక రాజాకేసి చూశాను. కాని రాజా మొహం తిప్పుకు కిటికీ బైటకి చూస్తున్నాడు.

"వేంకటేశుని చూసి గట్టిగా ఏడ్చేశా. నా చేతులు కట్టి ఆ ఇంట్లోంచి ఈడ్చుకొచ్చి ఆ శీతాలు వున్న గదిలో పడేశాడు. ఆ రాత్రి నాన్నదగ్గరకి పారిపోవా లనిపించింది. అత్తగారూ, మామగారూ నన్నెందుకు తీసుకొచ్చా రని ఏడ్చాను. ఆ పిచ్చివాళ్ళ అరుపులకి గుండెలపై రాయిపడ్డట్టు ఐంది. నన్నెవరూ వచ్చి మళ్ళీ చూడలేదు. మీ రాజాకి నిజంగా గుండెలేదు. వుంటే నేను ఏం చేశానని చూస్తూ ఊరుకున్నాడు? పోనీ ఆవిడనే ఏలుకోమను. కాని నన్నెందుకు ఇక్కడ పెట్టడం." అంటూ వాన హోరులా ఏడ్చింది. వెక్కుతూనే. "డాక్టర్! నాకు నయం అవుతే, మీకు వంట చేసిపెడతా. అంతే కాని, మీ రాజాదగ్గర డబ్బు తీసుకోకండి. లేకపోతే మా నాన్నని అడిగి, అప్పు తెచ్చి ఇవ్వమంటా. నాకు నిజంగా పిచ్చి వుందా? చెప్పండి డాక్టర్! నిజంగా వక్కసారి చెప్పరూ? నాకు బుర్ర చెడినా, గుండె చెడలేదు డాక్టర్! మీ రాజాకి బుఱ్ఱ వుంది. ఏం లాభం? మనస్సు చెడింది.

"కాని, మీకూడా అతను మంచివాడు. అంతే డాక్టర్! నా కోసం ఏడ్చేవాళ్ళు ఎవరూలేరులెండి. మా నాన్నని పిన్ని ఏడ్వనివ్వదు కాని, ఆయన జీవుడు దుఃఖపడుతాడు బీదవాడి దుఃఖం ఎవర్నీ కదపలేదు లెండి. మా నాన్నే డబ్బున్నవాడైతే మీ రాజాకి ఇంత చొరవ వుండేదా? ఏమో మరి! ఎవరు చెప్పగలరు?" వర్షం కొంచం తగ్గుతూంది. వురుములూ, మెరుపులూ ఎక్కువయ్యాయి. "మిమ్మల్ని చాలా విసిగించాను డాక్టర్! ఎందుకో నాన్న దగ్గర కూర్చున్నట్టువుంది. మీ ఎదటకూర్చుంటే, మా నాన్నని ఇంక చూడలేనుగా? అందుకే వేంకటేశుని తప్పించుకు ఇక్కడికి పారిపోయివచ్చాను. మీరు నిజంగా చాలా మంచివారు డాక్టర్! లేకపోతే ఎవరైనా పిచ్చిదాని కథ వింటారా?" మళ్ళీ పెద్ద వానజల్లు వచ్చింది, పెద్ద పెళ్ళురుతో. పిడుగుపడ్డ చప్పుడుకి ఛట్టూ

అదిరిపోయింది పెద్ద అరుపుతో ప్రక్క తిలో ఐక్యమైంది సుభద్ర. శంకరయ్యా సుభద్రని కదిపి చూశాడు.

ఈ లోకంలో, కష్టసుఖాలు విముక్తి నిచ్చాయి సుభద్ర జీవుడికి. కాని వెంక టేషు వేసిన గొలుసు వూడలేదు శంక రయ్య చెవులల్లో 'మనసు చెడలేదు డాక్టర్!' సుభద్ర అన్న మాట మారు మోగుతోంది...

తెల్లవారింది - సూర్యుడు చెరనుండి విముక్తిపొందిన మహాపురుషుడి లా నిర్మలంగా మెరిసిపోతూ స్వచ్ఛమైన పరిసరాలని పలకరించినట్టు కాంతినీడలు కదులుతున్నాయి.

వెంకటేషు రాజానీ, ఆమెనీ వెంట పెట్టుకు ఆత్రుతగా, డాక్టర్ శంకరయ్య పెరట్లోకి అడుగుపెట్టాడు.

మెట్లపైన ఒరిగివున్న సుభద్ర ఆకా రాన్ని చూసి స్థిమితపడ్డారు.

ఎఱ్ఱబడ్డ కళ్లూ, చెరిగిపోయిన జుట్టూ, అలసినట్టుగా వున్న శంకరయ్య, బాదం చెట్టు వెనక నిర్మలంగా మెరిసే సూర్య బింబాన్ని రెప్పవెయ్యకుండా చూస్తు న్నాడు.

"రాత్రిరి అంతా వానలో తిరిగి తిరిగి చచ్చాము డాక్టర్! పక్కగదిలో కొత్త పేషంట్ని కొరికి పారిపోయి వచ్చిం దట. ఈసారి జాగ్రత్తగా తాళం పెట్టా ల్సిందే, లాభంలేదు" అని స్వగతంలా చెప్పకుంటున్నాడు వెంకటేష్.

సుభద్ర వూహాలోంచి తేరుకుని, వెంక టేష్‌కేసి వురిమి చూస్తూ, "ఆ గదిలో ఆవిడని వుంచు. నీకూ్కడా వో గది చూపిస్తా. మీ ఇద్దరికీ ఒకసారే మొదలు పెడతా ట్రీట్‌మెంట్," అన్న శంక రయ్య కంఠము విని వెంకటేష్ వణికి పొయ్యాడు.

"ఏమాత్రం ముట్టించేమిటి?" మళ్ళీ శంకరయ్య ప్రశ్న.

వెంకటేష్ 'వట్టిది, వట్టిది,' అని వణుకుతూ మాటలకోసం వెతుక్కుంటు న్నాడు.

ఆవిడ "ఏమిటి ఇదంతా. మరో నాటకమా? లేవమను" అంటూ రాజాని ఆజ్ఞాపించింది.

రాజా, సూటిగా చూసే డాక్టర్ కళ్ళ లోకి చూడలేక ముడుచుకున్న సుభద్ర మొహంలోకి చూశాడు.

"సుభద్ర నాకు సమస్య కాకుండా వెళ్ళిపోయింది," అన్న డాక్టర్ మాటలు విని రాజా మొహం జేవురించింది. ఆవిడ మొహంలో ఆనందం తేటగా అద్దంలా మెరిసింది.

వెంకటేష్ కొయ్యబారి, గుడ్లు అప్ప గించి డాక్టర్ కేసే చూస్తున్నాడు.

"మీ మనసులు, స్వార్థాలతో నిండి, మరుగుపడ్డాయి. డాక్టర్‌గా, మీరు విసి రిన వలలో చిక్కుకున్నా. ముత్యా ల్లాంటి మనసుని, కొలిమిలో కాల్చినట్టు వెంకటేష్ చేతిలోఆహుతి కావల్సిందే—

కాని, ప్రకృతి, ధైర్యంగా మారి, సుభ ద్రని తీసుకొనిచ్చింది. కోర్టులో న్యాయంలా, ప్రేమించిన సుభద్ర రుజువు చేసే ఓపిక లేక ప్రకృతి హోరులో కలిసిపోయింది. డాక్టర్‌గా గడ్డకట్టిన నా మనస్సుపై జాలిముద్ర వేసి కదపింది. చిగురు ఆకుల్లాంటి జీవి, చీకటిలాంటి నీ మనస్సుని హత్తుకోవాలని, వూహాల్లో ఎదిగి వచ్చింది నీ మనస్సు అంధ కారాన్ని ఆరాధించటం చూసి, వాడి పోయింది. అంధకారం ప్రళయంలా విరుచుకుపడింది. దీపంలాంటి డబ్బును చూసి, రోగిని మరిచాడు వెంకటేష్. బాధ్యతలు మరచిన నేను, వెంకటేష్‌కి నీడలా వూకట్టాను. మనస్సు చెడని సుభద్ర, మనస్సు చెడిన తన కధని చెప్పు కుంది." అని శంకరయ్య పూర్తి చేశాడు.

సుభద్రని తీసుకెళ్ళిన అంబ్యులెన్సు వెనక శంకరయ్య వెళ్ళాడు. సముద్రపు హోరు వేదఘోష పెట్టినట్లు వుంది

సరుగుడు చెట్లు ఆయాగా రోదిస్తు న్నాయి. హస్పటల్ కాపౌండుకు లోని చింతచెట్లు దూరంబంధుల్లా కదలకుండా నిల్చుని చూస్తున్నాయి.

రాజా మనస్సు పాపంలా వణికింది. దుఃఖం నదిలా పొంగి మనస్సుని కది పింది. వినేందుకు, సుభద్రకి బదులు శూన్యం మిగిలింది.

వేంకటేష్ మనస్సుని' భయం కాలు స్తోంది. స్తిమితం తప్పింది. తనే శిక్ష వేసుకున్నట్లు బైటకి రాడు.

ఆమెకి సుభద్ర దయ్యమైం దన్న భయంతో రాజాకి దూరంగా వుండేందుకు ప్రయత్నిస్తోంది.

డాక్టర్ శంకరయ్యకి పెరట్లో మెట్ల మీద కూర్చుంటే మనస్సుకి నిర్మలంగా వుంటోంది దయా దాక్షిణ్యాలు కలుగు తాయి. బాదంచెట్టుకేసి చూస్తూ రోజులో కొంతభాగం గడుపుతాడు.

వురుములు మెరుపులు ఉన్న రాత్రులు శంకరయ్య నిద్రపోడు సుభద్ర నవ్వుని చూస్తాడు. పిట్టూర్పులే ఓదా ర్పుగా పంపినట్లు తృప్తిపడతాడు.